Reg. No. M. 2580

సం॥ చందా రు ౪ లు.




జమీందారీ రయితుల ఆర్థిక సాంఘిక వ్యవసాయిక భాగ్యోదయమునకు

సంపుటము ౨ | శనివారము ౧౭—౧౨—౩౨ | నెల్లూరు | సంచిక ౧౫

# ఎలెక్షన్ ముచ్చట్లు.

---

విమర్శకుడు.

ఎలెక్షన్ బహుమానాలు వరుసగా ముడు తున్నాయి, కుమారరాజాగారి ఎలెక్షన్‌లో పని చేసిన వాచేపల్లి రంగయ్యగారికి నిన్న మధ్యాహ్నం నౌకరి ఊడ బెరికారు. ఆజన్మాంతం లోకమాన్యుల అనుగుణులు గురియైన రాజ భక్తాగ్రేసర ము. సు. రెడ్డిగారి పరాప్తినంతా జప్తిచేసి నడివీధికి లాగి వెలుగిరిలో నవ్వులాటచేశారు. మన్నారు పోలూరుల్లో ఎలెక్షన్‌లో స్నేహితులున్న వీట్లోగలిపి ఎస్టేటు పక్షమున కమ్మకం చేసిన సేవకు అన్నగారిని అహోబిలువారు నుండి డిప్టీశహసిలుదారుగా ప్రమోషన్ చేసి ఆదరణ జూపారు. అయితే యివన్ని ఎస్టేటువారి తప్పని ఆక్షేపించవలెను, "చేసినవారికి చేసినంత మహాదేవా" అని నిదర్శనం చూపుతున్నారు.

*   *   *

ఎలెక్షన్ డ్యూటీమీద వెళ్ళూరునుండి వచ్చి చేరు ప్రవేశించిన సౌదరిభాయిగారికి అప్పుడే అరవ దొరగారి ఉపదేశాలు అలవాటైనట్లు నిస్సంత్రి వార్త లరుదెంచుచున్నవి. పాత ఆచారాలు డబ్బల్ అయితేగాని ప్రసాదం ముట్టనంటున్నారట. యాత్రికులు వెంకటేశ్వర్లు ముడుపులు దబేళాలో వేశారట! చందలూరు, వెంకటచలంపల్లె, వలివేంద్ర, గంగవరం, కంచెల కోర్టి చందాపట్టీలు ఆకాశిరామన్న వారద్ద కంపారు. అవసరమైనప్పుడు అన్ని జాపితాల్తోకూడా బుద్ధిన హాజరుపెట్టుకుంటూ. శ్రీ రత్నాకరగార్ని అలవాట్లన్ని వెంట బట్టకముందే పద్ధతిప్రత్యేకం పెట్టుకున్నా స్థలమార్పు చేస్తే బాగుంటుంది దివాను సాహెబుగారు.

*   *   *

క్రొంగొత్తి మెంటును అజ్ఞాతముగా ని ఆమాంతంగా కుంగిపొయ్యే మొత్తాలమీద ప్రసరింప జేయుచుండడం దౌర్భాగ్యం. గరి దశాబ్దాల్లో వెయ్యాన్నకనుండి వచ్చిన బోనంబట్టు రు. 1500/లు వసూలుకాక పోయిందంటే, దొరవారి పత్రికలో ప్రూఫ్ రీడర్ జీతం 0-12-0 ల జీతగాడికి గుంటనివిచారంగా వుంటుందో చూడండి. వైస్ ప్రెసిడెంటుగారి జాబితాలుకూడా ఎలెక్షన్ ప్రచార కమిటీవారు ఆడిట్ కొరకు మావద్ద కంపారు. అవసరమైనవారంతా మావద్దకొచ్చి చదువుకోవచ్చును. స్థల సంకోచంవల్ల వివరాలు ప్రకటించనందుకు పాఠక మహాశయులు క్షమింతురుగాక.

ఎలెక్షన్‌లో గుట్టుమట్టు బైటబడుతుండడం యిదొక గమ్మత్తుగావుంది. ఉత్తరఖండం దివాను శేషాచార్యులుగారు గురప్పనాయుడుగారివద్ద రు. 400 రుమాలు కొండ్లికి పట్టుబడి బట్టాదట. నాయుడుగారికి కుమారరాజాగారికిని పోటీ పెట్టుటతోనే ఈ గుట్టు బైటకొచ్చింది, నాయుడుగారు శేషాచార్యులు గారికి రిజిస్టరు నోటీసు యిచ్చినారట. ఈగుట్టు మట్టు ఏమిటో విచారించడానికి ఎస్టేటువారు పూనుకొన్నారా? రు. 2000 లు ఖజానాలో అంతర్ధానమైనప్పుడే న్యాయం విచారించలేదే! ఈలాంటి గొడవలు వారికేందుకడని?

ఈలాంటి నోటీసే వెనుక పూర్వగాయవారు రెండు ప్రక్కల పనుగుల పట్నం సుబ్బరామయ్యగారి కిచ్చిరి. అదిమాత్ర మేమైంది?

*   *   *

పాదిరి బోర్డుకు ఎస్టేటు దివాను శేషాచార్యులు గారిని ప్రెసిడెంటును చేస్తారట! ఏమంటే? డిక్రీల ఏకంగ్లో అధ్యక్షపదవులు నిర్వహిస్తుండే యీ కాలంలో, ఉన్నతోద్యోగి శేషాచార్యుల అధ్యక్షపదవి ...




## వ్యవసాయకులపాలిటి వరప్రసాదిని.

హిందూదేశములోని నూటికి ఎనుబదిమంది కర్షకులుగానున్న ప్రజానీకముయొక్క పత్రిక. ఆంధ్రదేశములో గ్రామ గ్రామములలోను, ఇంటింటను వ్యాపించియుండు పత్రిక. వ్యవసాయము, పశుపాలనము, గ్రామపునర్నిర్మాణము మొదలగు విషయములపై సమగ్రమైన వ్యాసములు, వ్యవసాయపు పాటలు, వ్యవసాయపు పంచాంగము, వ్యవసాయ పరిశ్రమల కొనుగోలు, అమ్మకము, మొదలగు వానిని గూర్చి కీలకు పఠించి తెలిసికొనుము. లక్షల కొలది రైతులయొక్క కష్టసుఖములను ప్రకటించు కరదీపిక. ప్రశస్తమగు వ్యాసములు, సంగ్రహవార్తలు, నిష్పక్షపాతముగ ప్రజలవాణి ప్రాంతీయములు, ప్రజాసామాన్యమునకు తెలియుట కొరకయి మాకు వచ్చిన పత్రికలన్నియు చూచి ప్రకటించు సాయపడగలము.

ప్రతినెల 1-వ తేదిన, 15-వ తేదిన ప్రకటింపబడును సంవత్సరచందా రు 2—0—0 మాత్రమే.

ప్రకటనరేటుల వివరములకు కృషీవలుని ఆఫీసు మానేజరుకు వ్రాసి కనుక్కొనవలెను.

నెం. 6, లాయరు చిన్నతంబి మొదలివీధి,

జార్జిటౌను, మదరాసు.


---

## జమీన్ రైతు గీతాలు.

---

| | | |
|---|---|---|
| 1. | "మాకొద్దు జమీందార్ల పొందు" అనేకీతము క్రయము. | 0-0-6 |
| 2. | చిలుకపాట | 0-0-3 |
| 3. | తుమ్మెదపాట | 0-0-3 |
| 4. | ఓటుపాట | 0-0-3 |

వలయువారు వీ.పీ.క్రయము పోస్టుస్టాంపుల ద్వారా నంపిన పొందగలరు.

జమీందారీరైతుపత్రిక,

నెల్లూరు.

---


### నకలుమందులను చూచి మోసపోకుడు.

నలుబది సంవత్సరములుగా ప్రఖ్యాతిచెందినది. కేవలము బాధసాధని.




తలనొప్పుల మాన్పను, వాయుపోటుల బాపను, ఛాతీనొప్పుల నివారణకును, పొట్ట పోట్లను, తేలుకాటుల భేదమును, వాపుల మాపుటకును, దగ్గును తగ్గించుటకును, మనదేమా లభించును.

మద్రాసు, మైలాపూరు శాస్త్రిములకు మొత్తపు ఏజంట్లు,
హ్యాం అండు కంపెని,
6, బందరువీధి, మద్రాసు.

అమృతాంజనం డిపో,
మద్రాసు, బొంబాయి,
కలకత్తా.



### త్రిలింగ.

---

మత, సాంఘిక, ఆర్థిక, రాజకీయ పారిశ్రామిక విషయముల నిష్పక్షపాతముగ చర్చించు వార పత్రిక. సంవత్సర చందా రూ 2½/- మాత్రము. వలయువారికి క్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకొనుడు.

మేనేజరు
"త్రిలింగ"
323, హైకోర్టు,
తండియార్పేట, మదరాసు.


### జీవధన రక్షణి.

పశువుల డాక్టరుగా చాలాకాలము పనిచేసి విశేష అనుభవమును సంపాదించి కీర్తిశేషులైన శ్రీయుత జి. రంగయ్య నాయునిగారిచే రచియింపబడిన యీ గ్రంథమునందు, పశువుల వ్యాధులను తెలుసుకొని స్వదేశ దినుసులతో చికిత్స చేయుటకు, సుస్తు, క్రియా విశేషములు, మానవవ్యాధులకు, సులభ చికిత్సలు గలవు. యివి 200 ప్రతులు మాత్రమే గలవు. వీనిలో 100 ప్రతులు ఆంధ్రగ్రంథాలయములకు వుచితముగా యివ్వబడును. పోస్టేజికి గాను 0-5-0 పోస్టు బిళ్ళలు పంపవలెను. మిగత 100 ప్రతులు గ్రంథము 1-కి 1-4-0 నుండి 0-8-0 తగ్గించి 0-12-0 వంతున విక్రయించబడును. పోస్టేజి కొనువారు భరించవలెను. వలయువారు జీవధనరక్షిణి ఆఫీసు, గూడూరు, నెల్లూరు జిల్లా అను అడ్రసుకు వ్రాయవలెను.

జి. వి. చలపతినాయుడు.

---

### కందుకూరు, కావలి ఎలెక్షన్.

కందుకూరు. కావలి తాలూకాల లోకల్ బోర్డుల నామినేషన్లు డిసెంబరు తే 21 ది. స్క్రూటినీ తే 22 ది. నామినేషన్ల జాబితా ప్రకటించుట తే 24 ది. ఎలెక్షన్ జనవరి తే 5 దిన జరుగునని తెలుయుచున్నది.

---

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు, నెల్లూరు, వెంకటాద్రినాయుడు, జమీందారీరైతు ముద్రాక్షరశాలయందు, గాంధీచౌక్, నెల్లూరు.